చలివేంద్రం ఏర్పాటు

జనసముద్రం న్యూస్ వెంకటాపురం, మార్చి 9:
వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని వెంకటాపురం సీఐ బండారి కుమారు, ఎస్సై తిరుపతి అన్నారు. ఆదివారం వెంకటాపురం మండలంలో ఏఎస్ఐ అక్బర్ బాషా సహకారంతో స్వచ్ఛంద చేయూత సేవా సంస్థ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా సీఐ, ఎస్సై పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద చేయూత సేవా సంస్థను అభినందిస్తున్నట్లు చెప్పారు.
చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు.

ప్రజలుచలివేంద్రాన్నిసద్వినియోగంచేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీ ఎన్నిక

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 9
శ్రీరాంపూర్ ఏరియా హెచ్ఎంఎస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశము ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.
ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర హెచ్ఎంఎస్ అధ్యక్షులు రియాజ్అహ్మద్ముఖ్యఅతిథిగాపాల్గొనిప్రసంగించినారు. ఈ సమావేశంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా అనిల్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి గా పొన్నగంటి అశోక్, కోశాధికారిగా మీస కొమురయ్య, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా దుర్గం లక్ష్మణ్ , యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కంకణాల రంజిత్ కుమార్ సహాయ కార్య దర్శులుగా పదిమంది, ఏరియా ఆర్గనైజింగ్

సెక్రెటరీలుగా 20 మంది ఏరియా కమిటీ సభ్యులుగా 20 మంది ,20 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మొత్తం 70 మందితో శ్రీరాంపూర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇప్పటివరకు శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేసిన తిప్పారపు సారయ్యను, సెంట్రల్ కమిటీ లోనికి తీసుకున్నారు. వీరితోపాటు గొల్ల సత్యనారాయణ, బోనాల శ్రీనివాస్, కంబాల నరసయ్య, దుర్గం వెంకటేశ్వర్లు సెంట్రల్ కమిటీ లోనికి తీసుకున్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుని జక్కుల నారాయణ, ఆర్ జీ వన్ బ్రాంచ్ సెక్రటరీ పల్లె క్రాంతి కుమార్ , పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ఛాంపియన్ ట్రోఫీ మనదే:శంతన్ రామరాజు

మహబూబాబాద్ జిల్లా
జనసముద్రం న్యూస్ మర్చి 9
మహబూబాబాద్ జిల్లాలో ప్రపంచ క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ మనదే అని రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు ఆకాంక్షించారు. ఈరోజు దుబాయ్ లో జరగనున్న ఫైనల్ పోరులో న్యూజిలాండ్ తో తలపడనున్న ఇండియన్ క్రికెట్ టీమ్ విజయం సదానించాలన్నారు. జాతీయ జెండాను ప్రదర్శిస్తూ భారత జట్టుకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం అంకితభావంతో ఆడే ఆటగాళ్లతో దుబాయ్ లో పరుగుల సునామి రావడం ఖాయమన్నారు. బౌలింగ్, బ్యాటింగ్ లొనే కాకుండా ఫిల్డింగ్ లో సైతం మన ఆటగాళ్ళు అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు.
ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ లోనూ ఓటమెరుగని మన టీమ్ ఛాంపియన్స్ట్రోఫీతో ఇండియాకు రావడం తధ్యమన్నారు. 140కోట్ల భారతీయుల ఆశీస్సులు మనజట్టుకున్నాయని

అన్నారు.
ఇంకా ఈకార్యక్రమంలో పిట్టల రామారావు, కోడారి నాగేందర్, ఆకుల కిషోర్, పిట్టల చంద్రశేఖర్, కూన వేణు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల సాధనకై చలో మానుకోట ను విజయవంతం చేయండి:బోడ రమేష్ నాయక్

లంబాడి హక్కుల పోరాట సమితిజిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 9
మహబూబాబాద్ నెహ్రూ సెంటర్ లో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30న మానుకోటలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్పార్టీఎమ్మెల్యేలనుఎంపీలనుగెలిపించుకోవడం జరిగిందన్నారు.
ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. అదేవిధంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గెలిచిన లంబాడి సామాజిక వర్గం ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా లంబాడీల మాతృభాషా ఆయన గోర్ బోలి ను

గుర్తించి రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కుల వర్గీకరణలో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటితండాల,గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100% అమలు చేయాలని అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజనమ్యూజియంను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ హాస్టల్ లలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో కేలోత్ మల్సూర్ నాయక్, బాదావత్ బిక్షం నాయక్, భగవత్ నరేష్ నాయక్, ధరావత్ హాతిరం నాయక్, భూక్య శీను నాయక్, గూగులోతు చక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో పాల్గొన్న

మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.09)
పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం గ్రామంలో మల్లన్న జాతరలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి జాతరలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.09)
బీబీనగర్ మండలం చిన్నరావుల పల్లి గ్రామానికి చెందిన కాసుల చిన్నయాదయ్య గౌడ్ గౌడ సంఘం అధ్యక్షుడు మరణించడం జరిగింది.బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ మరియు మాజీ మండల రైతుబంధు కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి మరియు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్ భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబసభ్యులను పరమర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మండల ఎంపీటీసీ పోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గూదే శ్రీశైలం,గ్రామశాఖఅధ్యక్షుడుబెజవాడ సతీష్,ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్,జనరల్ సెక్రెటరీ కొమురి నరసింహ మరియు ఎరసాని మల్లేష,మాజీ గ్రామ శాఖ కైరంకొండ ప్రభాకర్,గౌడ సంఘం ఉపాధ్యక్షులు వడకల బలరాం

గౌడ్,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు మరియు గౌడ సంఘం ఉపాధ్యక్షులు,గౌడ సంఘం సభ్యులు మరియు వివిధ సంఘాల అధ్యక్షులు,వివిధ యువజన సంఘాల అధ్యక్షులు మరియు వివిధ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

సాహిత్య సృజనలో మేటి తూర్పు మల్లారెడ్డి,ఆచార్య లక్ష్మీనారాయణ

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
తెలుగు సాహిత్య సృజనలో తనదైన ప్రతిభను చాటుతూ వచ్చే తరాలకు మార్గదర్శిగా నిలిచిన గొప్ప కవి డాక్టర్ తూర్పు మల్లారెడ్డి అని విశ్రాంత ఆంగ్లాచార్యులు ఆచార్య లక్ష్మీ నారాయణ అన్నారు..ఈ రోజు భువనగిరి ఎస్.ఎల్ ఎన్. ఎస్ డిగ్రీ కళాశాలలో జరిగిన డాక్టర్ తూర్పు మల్లారెడ్డి శతకం శ్రీ యాదగిరి నరసింహ శతకం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు. తెలుగు భాషా సాహిత్యాల బోధనలో తన విద్యార్థులను గొప్పగా తీర్చి దిద్దిన ఘనత మల్లా రెడ్డిది అన్నారు.కవిత్వం రాసినా,విమర్శ రాసినా, ఉపన్యా సం ఇచ్చినా అందులో ఆయన ప్రత్యేకత ఉంటుందన్నారు.
కళాశాల గౌరవ కార్యదర్శి డాక్టర్ టి. ఎన్.వంశ తిలక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాలప్రధానాచార్యులుడాక్టర్ఎన్.శ్రీనివాస్,శతావ

ధాని డాక్టర్ మలుగ అంజయ్య,ప్రఖ్యాత పద్యకవులు దోరవేటి చెన్నయ్య,డాక్టర్ నలవోలు నరసింహా రెడ్డి,దేవినేని అరవింద రాయుడు, వాకిటి రాంరెడ్డి, గుమిడెల్లి వెంకన్న, రెబ్బ మల్లికార్జున్, విశ్రాంత ప్రధానాచార్యులు శ్రీనివాస్,రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు బుచ్చయ్య ,సామ మల్లారెడ్డి ,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు..
ఈసందర్భంగా పద్య కవితా పఠనం నిర్వహించారు. .ఇందులో పాలకుర్తి రామమూర్తి, బండిరాజుల శంకర్,మేరుగుమల్లేశం,గోధుమకుంటపోచయ్య,దేవి నేని అరవింద రాయుడు,డాక్టర్ పాండాల మహేశ్వర్ గౌడ్,శిఖ గణేష్, గుమిడెల్లి వెంకన్న ,రాపోలు అరుణాస్వామి కవితా పఠనం చేశారు. పద్య కవులు ఘనంగా సన్మానించారు..

వాఫిల్ హౌస్ షాప్ ప్రారంభోత్సవానికి హాజరైన తుంగతుర్తి రవి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ (మార్చి.09)
పీర్జాదిగూడలో నూతనంగా ప్రారంభమైన వాఫిల్ హౌస్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరై షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ యువత ఔత్సాహంతో ముందుకు వచ్చి వ్యాపారరంగాన్ని అభివృద్ధి చేయడం చాలా ఆనందించదగిన విషయం.ఈ వాఫిల్ హౌస్ ప్రజలకు రుచికరమైన మరియు అధికమైన నాణ్యత కలిగిన సేవలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.
ఈ కార్యక్రమంలో వంగూరి పరమేష్,మహేశ్వరప్ప,ప్రభంజన్ మరియు యాజమాన్యం సభ్యులు,వంశీ, అశోక్,ఉపేందర్, రోషన్,కార్తీక్,వరుణ్,తేజ మరియు స్థానిక నాయకులు,పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ బహూకరణ

జనసముద్రం మార్చి 09: డిండి:
నల్లగొండ జిల్లా డిండి మండలం వావిల్ కొల్ గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న వెంకటేష్ స్టేట్ క్రికెట్ టీంలో సెలెక్ట్ అయిన సందర్భంగా మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ ఎల్లేష్- భాగ్యశ్రీ దంపతులు ఆదివారంవెంకటేష్కుక్రికెట్ కిట్ బహుకరించారు. ఈ సందర్భంగా ఎల్లేష్ దంపతులు మాట్లాడుతూ యువత క్రీడలతోపాటు చదువులో కూడా పట్టుదలతో శ్రమించాలని,దురలవాట్లకు దూరంగా ఉండాలని వారు అన్నారు.వెంకటేష్ స్టేట్ క్రికెట్ టీంలో సెలెక్ట్ కావడం ఆనందకరంగా ఉందని అన్నారు.చిన్నతనంలో వెంకటేష్ క్రీడలలో చాలా చురుకుగా ఆడుతూ టీమిండియాలో చోటు దక్కించుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.